క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం



ప్రచారం చేస్తున్న బీఎస్ అఖిల్ అహ్మద్

నల్లచెరువు: ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్ అహ్మద్ అన్నారు. మండలంలోని పులిమివాండ్లపల్లిలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి(చిన్నా) దాదెం నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకట రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి,లోకసాయి రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, రాంభూపాల్, చంద్ర, ఆదినారాయణరెడ్డి, సుబ్బిరెడ్డి, శివాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలింగ్ సామగ్రి అందజేత

ధర్మవరం అర్బన్: ఎన్నికల విధుల్లోనున్న పోలింగ్ అధికారులు, సిబ్బందికి పోలింగ్ సామగ్రిని ఆదివారం మార్కెట్‌యార్డులో అందించనున్నట్లు రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం టౌన్‌లో 105 పోలింగ్ బూత్‌లు, రూరల్ పరిధిలో 49, బత్తలపల్లి మండలంలో 42, తాడిమర్రి 32, ముదిగుబ్బ మండలంలో 62 మొత్తం 290 పోలింగ్ బూత్‌లు సర్వం సిద్ధం చేశామని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి



గుమ్మళ్లకుంటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి: రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా ఉండాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న మేనిఫెస్టో ప్రతులను ఓటర్లకు ఇచ్చి ఓటు అభ్యర్థించారు. ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని విన్నవించారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

తనకల్లు: కోటూరు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మైబున్ బీ(57) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ యువనేత ఎంజీ రెడ్డి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి రూ. 20 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు రామ్‌దేశాయ్, వినోద్‌కుమార్, సమరసింహారెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

108 వాహనం బోల్తా

నల్లచెరువు: మారిశెట్టిపల్లి వద్ద 108 వాహనం బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు.. కొత్త కమ్మవారిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న రోగిని శనివారం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో మారిశెట్టిపల్లి వద్దకు రాగానే 108 వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రోగితో పాటు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన వారిని మరొక 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు.

ముమ్మరంగా ఎస్సీ సెల్ నేతల ప్రచారం



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎస్సీ సెల్ నాయకులు

ధర్మవరం రూరల్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ఎస్సీ నాయకులు ఓటర్లను కోరారు. శనివారం నేలకోట, బిల్వంపల్లి ఎస్సీ కాలనీల్లో వారు ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఎస్సీ సెల్ నాయకులు చౌదయ్య, బడన్నపల్లి నరసింహులు, సాకే శ్రీనివాసులు, హరి, అంజి, ముట్టా పాల్గొన్నారు.

నడిమిగడ్డపల్లిలో...

నడిమిగడ్డపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా డమ్మీ ఈవీఎంలో ఫ్యాన్ గుర్తును చూపించి ఎక్కడ వేయాలో వృద్ధులకు తెలియజేశారు.

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ
- ధర్మవరంలో మహిళలతో కలసి ఎన్నికల ప్రచారం
- వేలాదిగా తరలివచ్చిన మహిళలు



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ధర్మవరం: మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అయిదేళ్లపాటు పాలన సాగించారని, ఇందులో భాగంగా ప్రభుత్వ పథకాలలో వారికే సింహభాగం అందించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భార్య సుప్రియ, మరదలు వసుమతి, వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి భారీగా మహిళలు హాజరయ్యారు. స్థానిక గాంధీనగర్ నుంచి పీఆర్‌టీ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా ర్యాలీ చేపట్టారు. జైజగన్, జై కేతిరెడ్డి నినాదాలతో మహిళలు హోరెత్తించారు.

రూ.25 వేల కోట్ల డ్వాక్రాల రుణమాఫీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎన్నికల హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.25 వేల కోట్ల రుణాలను మాఫీ చేశారన్నారు. తద్వారా ఎస్‌హెచ్‌జీలకు జవసత్వాలను నింపానన్నారు. పిల్లలను బడులకు పంపే తల్లులకు అమ్మఒడి పథకం ద్వారా ఏటా రూ.15వేలు ఖాతాలో జమ చేశారన్నారు. జగనన్న విద్యా, వసతి దీవెన తదితర పథకాలకు సంభందించి ప్రతి పథకంలో మహిళలకు పెద్ద పీట వేవాన్నారు. ఇంటి పట్టాలు, ఇళ్లు మహిళల పేరు మీదే మంజూరు చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణులకు పిల్లలకు పోషకాహారం అందించారన్నారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు సింహ భాగం ఇచ్చి రాజకీయ ఉన్నతికి తోడ్పాటునిచ్చారన్నారు. మహిళాభ్యుదయం కోసం పరితపించే సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటేనే పథకాలు కొనసాగుతాయన్నారు. అలాకాకుండా చంద్రబాబు వచ్చాడంటే డ్వాక్రా వ్యవస్థను నిర్వీర్యం చేస్తారన్నారు. పేదలు మరింత పేదలుగా మారుతారన్నారు. మహిళలు ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణంలోని 40 వార్డుల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

పోలీసు బలగాల కవాతు

బత్తలపల్లి: ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ధర్మవరం రూరల్ సీఐ ఆరోహణరావు, బత్తలపల్లి ఎస్‌ఐ పి.శ్రీనివాసులు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శనివారం మండలంలోని పోట్లమర్రి, వేల్పుమడుగు, గంటాపురం, అప్పరాచెరువు, ఈదుల ముష్టూరు గ్రామాల్లో 20 కేరళ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సోమశేఖర్‌మూర్తి, స్టేషన్ సిబ్బంది, కేరళ పోలీసు బలగాలు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

ఎన్పీకుంట: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. పెడబల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నేత, పారిశ్రామికవేత్త ఎం.హరీష్‌రెడ్డి, పి కొత్తపల్లి పంచాయతీలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, బత్తినిగారిపల్లి లో యువకులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. సేవకుడిగా ఉంటా



కదిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న మక్బూల్ అహ్మద్

- ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదిస్తే సేవకుడిగా ఉంటానని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2014లో అధికారం రాగానే మేనిఫెస్టో మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మోసపూరిత హామీలివ్వడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని విమర్శించారు.

ముస్లింలకు రిజర్వేషన్లు కొనసాగిస్తాం..

బీజేపీ నాయకులు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటిస్తుంటే చంద్రబాబు మౌనంగా ఉన్నారని, జగనన్న ఖచ్చితంగా కొనసాగిస్తామని ప్రకటించారని మక్బూల్ గుర్తు చేశారు. ముస్లింల రిజర్వేషన్ల కొనసాగింపు జగనన్నతోనే సాధ్యమన్నారు. రాజకీయాలకు నేరచరితులకు స్థానం ఉండకూడాదని, ప్రజలు అలాంటి వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సోమవారం జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాధిక్, పట్టణ అధ్యక్షులు జిలాన్, మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, ఆలయ మాజీచైర్మన్ గోపాలకృష్ణ, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామగిరికి పూర్వ వైభవం తీసుకొస్తాం



రామగిరి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

- సోలార్‌ప్లాంట్, బంగారు గనుల ప్రారంభంతో వేలాది మందికి ఉపాధి
- ఈ ఎన్నికల్లో ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- పేరూరులో జాతరలా ఎన్నికల సభ



చెన్నేకొత్తపల్లి: మేడాపురం ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: రామగిరిలో బంగారు గనులు తెరిపించి, పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని పేరూరు బస్టాండ్ వద్ద ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెనుకబడిన రామగిరి మండలంలో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. పీఏబీఆర్ నుంచి రూ.110 కోట్లతో ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల్లోని 110 గ్రామాలకు తాగునీరు అందించేందుకు పనులు దాదాపు పూర్తయినట్లు వెల్లడించారు. రామగిరిలో 27 గ్రామాలకు నీరందించడం జరుగుతుందన్నారు. రాప్తాడులో అమ్మడెయిరీ ఏర్పాటు చేశామన్నారు. గార్మెంట్ పరిశ్రమను స్థాపిస్తామని వెల్లడించారు. గొల్లపల్లి నుంచి రూ.49 కోట్లతో గంతిమర్రి, కుంటిమద్ది, పోలేపల్లి గ్రామాలకు తాగు నీరందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపిస్తామన్నారు. చంద్రబాబు ఇచ్చే మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. గత టీడీపీ పాలనలో డ్వాక్రా, రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి.. మోసం చేసిన విషయం మరవొద్దన్నారు. పరిటాల సునీత స్వగ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న పీఆర్.కొట్టాల, గ్యాదికుంట రోడ్డు పనులను 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం చేయక పోగా ఇతర కాంట్రాక్టర్లు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అభివృద్ధిని అడ్డుకోవడమే వారి అజెండా అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మరోమారు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల్లోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాప్తాడులో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గ్రామంలోకి రాగానే నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు, పూలు చల్లుతూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కత్రా హనుమంతరెడ్డి, సర్పంచులు రాజేష్, సిద్దన్న, చెన్నకేశవరెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, రామ్మూర్తి, నాయకులు నసనకోట ముత్యాలప్ప, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, దాసరి మోహన్, రామాంజనేయులు, ఆదిరెడ్డి, జనార్దన్‌తోపాటు ఎంపీటీసీలు, ఇతరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రభంజనాన్ని ఆపలేరు

చెన్నేకొత్తపల్లి: ఈ ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనాన్ని ఆపలేరని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని మేడాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఫ్యాన్ హవా నడుస్తోందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతూ మరిన్ని పథకాలు అందాలంటే వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే సాధ్యమన్నారు. చంద్రబాబు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారం దక్కించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు చెప్పే మాటలను నమ్మరాదని ఓటర్లకు సూచించారు. తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుద్దాం



మాట్లాడుతున్న వడిత్య శంకర్‌నాయక్

కదిరి టౌన్: జగనన్నకు రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, ప్రజలు జగనన్నకు అండగా ఉండి ఆయన్ను మరోసారి సీఎం చేసుకుందామని ఎస్టీ కమిషన్ సభ్యుడు, గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపకులు వడిత్యా శంకర్‌నాయక్ కోరారు. శనివారం కదిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజనులకు ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారని, గిరిజనులకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.22 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. ఎన్నడూ లేని విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులుగా గిరిజనులకు అవకాశం కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించిన ఘనుడు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు ఆచరణ సాధ్యంకాని హామీలతో మెనిఫెస్టో పెట్టి జనాలను మళ్లీ మోసం చేయాడానికి పూనుకున్నాడన్నారు. ఆయన బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దని సూచించారు. జగనన్న నవరత్నాల్లో భాగంగా ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. మాట చెప్పితే మాట తప్పని సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలోని ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్,ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టితో గెలిపించాలని విన్నవించారు. సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, యువనాయకులు సాయి నాయక్, హనుమంతునాయక్, రాజునాయక్, వైఎస్సార్‌సీపీ నేత రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చివరి రోజు ప్రచార హోరు



ముక్తాపురంలో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరుతున్న పార్టీ మహిళా కార్యకర్తలు

కనగానపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ముగిసింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల కాగా, ఆ రోజు నుంచి అన్ని రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించాయి. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సుమారు 25 రోజుల పాటు ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్, కొందరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చివరి రోజున కూడా నియోజక వర్గంలో పలుచోట్ల అభ్యర్థులు జోరుగా చేశారు. మండలంలోని ముక్తాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మహిళా కార్యకర్తలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తరఫున జోరుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక పార్టీ నాయకులతో కలసి గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో తిరుగుతూ వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపీగా శాంతమ్మ గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, వెంటనారాయణరెడ్డి, ఓబిలేసు, లక్ష్మినారాయణరెడ్డి, సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్‌లు సూర్యశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణ, సుబ్బిరెడ్డి, మూర్తి, నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



నెమలివరంలో పార్టీలో చేరిన నాయకులు



సుబ్బమ్మను పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రమ్మ



ఎంజీ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

బత్తలపల్లి: మండలంలోని జలాలపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శనివారం మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ నాయకులు సాకే గోవిందులు, సాకే శ్రీరాములుకు ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు పేర్కన్నొఆరు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తనకల్లు: ఎస్వీ పురం(కనసానివారిపల్లి)కు చెందిన పలువురు టీడీపీ నాయకులు యువనేత ఎంజీ రెడ్డి సమక్షంలో శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంజీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న మరోసారి సీఎం కావాలన్నారు. అనంతరం మార్పురివాండ్లపల్లి, పెద్ద ఎద్దులోళ్లపల్లిలో మాజీ సర్పంచ్ బైక్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, సమరసింహారెడ్డి, వినోద్‌కుమార్, హరినాథ్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, కమ్మిరెడ్డి, నరసింహారెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలోని నెమలివరం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం అనంతపురంలోని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కార్యాలయంలోటీడీపీ నాయకులు కమ్మ పోతన్న, ఓబులపతి, రవి, గంగాధర్, జయరామ్ వైఎస్సార్‌సీపీ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, స్థానిక నాయకులు నలపరెడ్డి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి పత్ర సుబ్బమ్మ

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో టీడీపీ నేత పత్ర సుబ్బమ్మ వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్ తల్లి చంద్రమ్మ ఆమె నివాసంలో సుబ్బమ్మకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, సీనియర్ నాయకులు రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన



ఎం.చెర్లోపల్లిలో అవగాహన కల్పిస్తున్న నేతలు

బత్తలపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఈవీఎంలో ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో ప్రజలకు వైఎస్సార్‌సీపీ నేతలు అవగాహన కల్పించారు. శనివారం బత్తలపల్లి, ఎం.చెర్లోపల్లి, గుమ్మళ్లకుంట, రాఘవంపల్లి తదితర గ్రామాల్లో వృద్ధులు, నిరక్షరాస్యులకు ఈవీఎంలో ఓటును ఎలా వేయాలో వారికి డమ్మీ ఈవీఎంల ద్వారా అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి 1వ నంబర్, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు 3వ నంబర్‌లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వారికి సూచించారు.